వార్త నిర్భయం లో రిపోర్టర్లు
కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా
పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంప్రదించవల్సిన ఫోన్ నెం:
7815803937-9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 89 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ సోమవారం- 23 - ఫిబ్రవరి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ ఫ్రాడ్
### ఏకంగా రూ.590 కోట్లు కొట్టేసిన ఉద్యోగులు!




- ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచీలో ఫ్రాడ్
- నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు
- పలు ఖాతాలకు అనధికారికంగా నగదు బదిలీ
- దాదాపు రూ.590 కోట్ల ఆర్థిక మోసం జరిగిందన్న బ్యాంక్

ఢిల్లి : ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ మోసం జరిగింది. చండీగఢ్ నగరంలోని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు

## దేశంలోనే తొలి హైస్పీడ్ మెట్రోను
# ప్రారంభించిన ప్రధాని మోదీ
### కాంగ్రెస్ నీచ రాజకీయాలు చేస్తోందని విమర్శ

- మేరట్ పర్యటనలో ప్రధాని మోదీ- మెట్రో సర్వీసును ప్రారంభం
- గ్లోబల్ ఈవెంట్ ను కాంగ్రెస్ నీచ రాజకీయల కోసం ఉపయోగించిందని విమర్శ




ఢిల్లి : ఢిల్లీలో నిర్వహించిన ప్రపంచస్థాయి ఏఐ సదస్సును కాంగ్రెస్ పార్టీ మురికి, సిగ్గులేని రాజకీయాలకు వేదికగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శనలు చేయడంపై స్పందించిన మోదీ, దేశానికి ఆ పార్టీ నిజస్వరూపం తెలుసని, మళ్లీ బట్టలు విప్పాల్సిన అవసరం ఏంటని వ్యాఖ్యానించారు. ఆదివారం ఉత్తర్‌ప్రదేశ్ లోని మేరట్ మెట్రో, నమో భారత్ కారిడార్‌ను ప్రారంభించారు. అలాగే రూ. 12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

## సాక్షాత్తు రేవంత్ రెడ్డే
# ఒప్పేసుకున్నాడు

తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలంతా తలో చెయ్యి వేసి ఒక వెయ్యి కోట్లు పోగు చేసి రాహుల్ గాంధీ కుటుంబానికి ఇచ్చే సామర్థ్యం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.


హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలంతా తలో చెయ్యి వేసి ఒక వెయ్యి కోట్లు పోగు చేసి రాహుల్ గాంధీ కుటుంబానికి ఇచ్చే సామర్థ్యం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ట్వీట్ పెట్టారు.




### భూ నిర్వాసితులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

'రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం లాగా మారింది అని మేమెన్నో సార్లు చెప్పిన విషయం ఇప్పుడు సాక్షాత్తూ రేవంత్ రెడ్డే నిస్సిగ్గుగా ఒప్పుకున్నాడు.

## ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం...
### మావోయిస్టు కీలక నేతలు లొంగుబాటు




- లొంగిపోయిన మావోయిస్టు నాయకులు దేవ్ జీ, మల్లారెడ్డి
- తెలంగాణ ఎస్ఐబీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు
- వీరితో పాటు 16 మంది లొంగుబాటు

ఢిల్లి : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి భద్రతా బలగాలకు సరెండర్ అయ్యారు. దేవ్ జీ మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉండగా,

## వచ్చే రెండు, మూడేళ్లలో
# ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం




- దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రాజెక్టు పరిశీలన అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష
- గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని వ్యాఖ్య

హైదరాబాద్: గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పై ఆయన పలు విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా అత్యధికంగా వరి దిగుబడి వస్తోందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో చర్చించామని చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు, తీర్పు ఇచ్చారుని రేవంత్ రెడ్డి వివరించారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే నివాసంపై దాడి..
### తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని ప్రశ్న
- కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపు
- కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆరోపణ



హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డిలో కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తతలు, ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు తదితర అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల అరాచకాలను అడ్డుకోవడానికి మిగతా..2లో

## ఏపీలో భారత్‌నెట్ విస్తరణ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం



- ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం
- సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు
- ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం (వీఓజ) కుదిరింది. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. మిగతా..2లో

## జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించిన స్పోర్ట్స్ కారు



- జూబ్లీహిల్స్‌లో అదుపుతప్పిన ఫెరారీ స్పోర్ట్స్ కారు
- అతివేగంతో ఇతర వాహనాలను ఢీకొట్టి బీభత్సం
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- రోడ్ నెం. 45లో భారీగా నిలిచిన ట్రాఫిక్
- ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలన్న పోలీసుల సూచన

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆదివారం ఓ ఫెరారీ స్పోర్ట్స్ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో ప్రయాణిస్తున్న ఈ కారు రోడ్ నెం. 45లో అదుపుతప్పి పక్క రోడ్లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో పలు కార్లు, బైక్‌లను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటన సినీ నటుడు మిగతా..2లో

## బీజేపీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల...
### చంద్రబాబు, జగన్ పై తీవ్ర విమర్శలు




- చంద్రబాబు, జగన్‌లు బీజేపీకి బానిసలుగా మారారని షర్మిల విమర్శ
- మోదీ చైనా రోబోను ప్రదర్శించినప్పుడు వీరి నోళ్లు పెగల్లేదని ఎద్దేవా
- చంద్రబాబుది అధికారిక పొత్తు కాగా, జగన్‌ది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆరోపణ
- రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అంటూ కొత్త నిర్వచనం
- రైతుల కోసం కాంగ్రెస్ నిరసన చేస్తుంటే ఉగ్రకోణం అంటారా అని ఫైర్

## ఏఐ సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తల
# అర్ధనగ్న ప్రదర్శన దారుణం

- కాంగ్రెస్ ప్రవర్తన సిగ్గుచేటు
- అంతర్జాతీయ సదస్సులో అర్ధనగ్న ప్రదర్శన దారుణం
- రాష్ట్రంలో బూతులు తిట్టేవారిని పరామర్శిస్తున్నారు
- వినుకొండ స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు



అమరావతి : "ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తించిన తీరు ఆవేదన కలిగించింది. 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన దేశ ప్రతిష్ఠకు నష్టమని, ఇలాంటి చర్యల్ని ఖండిస్తున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభితో కలిసి స్వచ్ఛ రథాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఏఐ సదస్సులో ప్రపంచంలోని చాలా దేశాలు ఆవిష్కరణలు ప్రదర్శించగా, మన ఆవిష్కరణల్ని చూపించి ప్రపంచ దేశాల అభినందనలు అందుకున్నామని అన్నారు. ఐటీ, ఏఐల్లో ముందుండటంతో ప్రపంచ నాలెడ్జ్ ఎకానమీకి నాయకత్వం వహించే ఏకైక దేశం మనదేనని అందరూ కితాబిచ్చారు. మన యువత ప్రయోజనాలు కాపాడాల్సిన కాంగ్రెస్ బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. "మన రాష్ట్రంలోను కూడా వైఎస్సార్సీపీ వంటి పార్టీని ఎప్పుడూ చూడలేదు. నేను బాంబులకు భయపడలేదు. అలిపిరిలో నాపై దాడి చేసినప్పుడు వేంకటేశ్వరస్వామి నన్ను కాపాడారు. ఆ స్వామికి అపచారం కలిగే పనులు మిగతా..2లో

## పవన్ కల్యాణ్ దత్తత గ్రామం
# కొణిదెలకు కొత్తదశ
### రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు




- 2019 ఎన్నికల సమయంలో గ్రామంలో పవన్ పర్యటన
- నాడు సమస్యలను విని పరిష్కరిస్తానని పవన్ హామీ
- రూ.50 లక్షలతో 90 వేల లీటర్ల రక్షిత తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం

## శ్రీ కోట మైసమ్మ సైత లక్ష్మీనరసింహస్వామి 14 వ వార్షికోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి



బోధన్ పట్టణం ఫిబ్రవరి 22 వార్త నిర్భయం: బోధన్ పట్టణంలోని శ్రీ కోట మైసమ్మ సైత లక్ష్మీనరసింహస్వామి 14 వ వార్షికోత్సవంలో పాల్గొన్ని స్వామి వారి ఆశీస్సులు తీసుకొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి , వారి వెంట బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, గుంత గంగాధర్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గౌతమ్ గౌడ్ తదితరులు ఉన్నారు

## మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి: మణికొండ వెంకటేశ్వరరావు ఎలిమినేటి రమేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి అని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 15వ వార్డు అక్షర స్కూల్లో ఎలిమినేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి వచ్చిన నూతన కౌన్సిలర్ల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ల కు బాధ్యత పెరిగిందని అన్నారు. 5 సంవత్సరాలు వార్డును అభివృద్ధి చేస్తే తర్వాత మళ్లీ వార్డు ప్రజలు మిమ్మల్ని గెలిపించుకుంటారని అన్నారు. వార్డులో ఎవరైనా మున్నూరు కాపు కులానికి చెందిన వాళ్లు సహాయానికి వస్తే మన వంతుగా సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు వాళ్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ కు తెలిపితే మా దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి గ్రామం, వార్డు లో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండూరు వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గడేకర్ల సత్యనారాయణ, మున్నూరు కాపు మహాసభ టౌన్ అధ్యక్షుడు దేగల రమేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చెంచాల మణిలత శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, చిట్టిపోలు రమేష్, గాలి సాయి, మదంశెట్టి వీరన్న, శ్రీనివాస్ నాయుడు, నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రియా ప




సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 2012- 13 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.13 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు సిద్ధార్థ హైస్కూల్ పునాది వేసిందన్నారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు, నాటి ఉపాధ్యా యులు మహేందర్ రెడ్డి, సైదులు, రమేష్, సుజాత, కాంతారావు, లింగయ్య, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి: మణికొండ వెంకటేశ్వరరావు ఎలిమినేటి రమేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి అని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 15వ వార్డు అక్షర స్కూల్లో ఎలిమినేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి వచ్చిన నూతన కౌన్సిలర్ల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ల కు బాధ్యత పెరిగిందని అన్నారు. 5 సంవత్సరాలు వార్డును అభివృద్ధి చేస్తే తర్వాత మళ్లీ వార్డు ప్రజలు మిమ్మల్ని గెలిపించుకుంటారని అన్నారు. వార్డులో ఎవరైనా మున్నూరు కాపు కులానికి చెందిన వాళ్లు సహాయానికి వస్తే మన వంతుగా సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు వాళ్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ కు తెలిపితే మా దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి గ్రామం, వార్డు లో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండూరు వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గడేకర్ల సత్యనారాయణ, మున్నూరు కాపు మహాసభ టౌన్ అధ్యక్షుడు దేగల రమేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చెంచాల మణిలత శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, చిట్టిపోలు రమేష్, గాలి సాయి, మదంశెట్టి వీరన్న, శ్రీనివాస్ నాయుడు, నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ

### నాగర్ కర్నూల్ పాల్గొన్నఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు.







నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22( వార్త నిర్భయం)

శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ మేడం ఆహ్వానం మేరకుపదర మండలం రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమం గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.శ్రీ రాయల గండి లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమనికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేకమైన ధన్యవాదాలు.శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవనికి కోరిన కోరికలు తీర్చే మన చెన్నకేశవ స్వామి దర్శించుకోవడం ఒక శుభ సూచకం. ఘనంగా పాల్గొన్న భక్తులు వేల వేల ఆ దేవుని యొక్కఆశీర్వాదాలు ఉండాలని కమిటీ తరపునుంచి ధన్యవాదాలు ఈ కళ్యాణ మహోత్సవానికి అచ్చంపేట నియోజకవర్గం నుంచి నలుమూలల నుంచి చెన్నకేశవ భక్తులు ఈ కళ్యాణ మహోత్సవానికి రావడం శుభ సూచకం..

# పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత

### మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది






సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 22: "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.హారదేవ్ సింగ్ జి మహరాజ్ జయంతి సందర్భంగా నిరంకారి మిషన్, మున్సిపాలిటీ ల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అమృత్‌లో భాగంగా ఆదివారం స్థానిక మినీ ట్యాంక్‌బండ్ వద్ద 'స్వచ్ జల్--స్వచ్ మాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రాగు నీరు స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యం కాపాడబడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ కు పాటుపడాలని కోరారు. స్వచ్ జల్, స్వచ్ మాన్ వంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.సమాజంలో ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం" అని చెప్పారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రపంచ వ్యాప్తం గా ఇదే రోజున నిరంకారి మిషన్ సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం అని పేర్కొన్నారు. సూర్యాపేట సంయోజక్ కె సరళ మాట్లాడుతూ, మహరాజ్ చూపిన మార్గంలో మానవతా సేవే ముఖ్యమని, మనసు స్వచ్ఛంగా ఉంటే సమాజం కూడా స్వచ్ఛంగా మారుతుందని తెలిపారు.అందుకే ప్రాజెక్ట్ అమృత్ ద్వారా నీటి వనరుల పరిరక్షణకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు.ఈ సందర్భంగా సద్దుల చెరువు కట్ట పై చెత్త చెదారం తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ రాపర్తి.భవాని శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జవాన్ వేణు, నర్సింహారెడ్డి,ఎం. విద్యాసాగర్, కె. లక్ష్మారెడ్డి, హరీశ్, రాజేశ్, అంజలి, రవి, లక్ష్మీ, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మ రక్షణతో పాటు శారీర దారుఢ్యం లభిస్తుంది






సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

సూర్యాపేట.. కరాటే తో ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం లభిస్తుందని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డు అకాడమీ విద్యార్థులు ఇటీవల హైదరాబాదులోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన న్యూ డ్రాగన్ ఫైట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన షిఫ్ట్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ లో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగ పడు తుంద న్నారు. విద్యార్థి దశ నుండే శారీరక దారుఢ్యానికి ఉపయోగపడే కరాటే వంటి వాటితో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు.నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని గుర్తు చేశారు. కరాటే లో రాణించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు మాదకద్రవ్యాలు వంటి దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం విజేతలైన అక్షర, అద్రుతి, నాగ రు తిక, రితిక, రిషి కృష్ణ అయాన, వర్షిత్ లు మొదటి బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా సహస్ర రేణుక రుద్రాక్ష అశ్రుతు, నందు కలుషిత్, నాగర్స్, విహాన్, శివ, ద్వితీయ బహుమతి లో గెలుపొందారు. అదేవిధంగా అక్షియ తృతీయ బహుమతి గెలుపొందారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ జెవి రమణ, ఆర్ సంతోష్ రిషికేష్ అక్షర విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలి.

### ప్రముఖ డాక్టర్ 18వ వార్డ్ కౌన్సిలర్ లిడాక్టర్ రామ్మూర్తి యాదవ్





నూతన కౌన్సిలర్ ఎన్నికైన రామ్మూర్తి ని సన్మానించిన విద్యార్థులు

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

సూర్యాపేట విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రముఖ వైద్యులు 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ లో ఇటీవల కరాటే లో రాణించిన సుమన్ షాటో ఖాన్ డు అకాడమీ విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే శారీరక దారుఢ్యానికి ఉపయోగపడే కరాటే వంటి వాటితో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని గుర్తు చేశారు. కరాటే లో రాణించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు మాదకద్రవ్యాలు వంటి దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ జెవి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలోని18 వ వార్డు నుండి డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ను సుమన్ షో టో ఖాన్ న్ డు అకాడమీ కరాటే విద్యార్థులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువాలతో పుష్పకచాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధిని మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు

### - పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి అభినందనలు

### తెలిపిన పెరిక సంఘం నాయకులు



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 వార్త నిర్భయం

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో చైర్పర్సన్ గా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ ఉల్లా లను సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబుతో పాటు కులస్తులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతన మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి లక్షాది, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా సారధ్యంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎ ఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశార పెరిక సంఘం జిల్లా సభ్యులంతా పెద్ద ఎత్తున వచ్చి తమకు శుభాకాంక్షలు తెలిపి అభినందించడం పట్ల చైర్పర్సన్ నివేదిత లక్షాది ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని ప్రతి వార్డులో ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కృషి చేస్తామన్నారు.లిఈ కార్యక్రమంలో సూర్యాపేట మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తొగరు మల్లికార్జున్, విద్యాసంస్థల అధినేత కీత యాదగిరి, పట్టణ కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, భక్తలాపురం ఉపసర్పంచ్ యర్రంశెట్టి సైదయ్య, జిల్లా కుల సంఘం నాయకులు నెమ్మని నాగేశ్వర్రావు,సుంకరి లింగమూర్తి. బెక్కం వెంకటేశ్వర్లు, ముత్తినేని చంద్రశేఖర్,బాసాని వెంకన్న, నెమ్మని వెంకటేశ్వర్లు,పత్తిపాక వెంకటేశ్వర్లు,దాచేపల్లి సుధాకర్, బుస్సా వీరయ్య,తొగరు కామాంచయ్య,బరిశెట్టి శ్రీనివాస్, సుంకరి రవిబాబు, చందా మల్లికార్జున్,బందు నరేష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది





సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం )

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు, అలంకార్ థియేటర్ అధినేత అప్పం శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటుచేసిన ఉప్పలమ్మ పండుగ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడారు. గ్రామ దేవతలకు పూజిస్తూ ఉప్పలమ్మ మైసమ్మ పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి తదితరులు పాల్గొన్నారు

## కుమ్మెర ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి.

### ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు

### మాజీ సర్పంచ్ కళావతమ్మ



వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 22 (వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రెండు నెలల బాలిక మృతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలనిఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ డిమాండ్ చేశారు. ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. కుమ్మరలో మల్లన్న జాతర సందర్భంగా రజక కులం కు చెందిన మహిళలు కీర్తి, మౌనిక దైవ దర్శనానికి రెండు నెలల పసిపాపతో కలిసి వెళ్ళగా అగ్రవర్ణానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్ని రెడ్డి తదితరులు అడ్డగించారన్నారు. ఎందుకు వెళ్ళనీయటం లేదని ప్రశ్నించినందుకు నోటితో చెప్పలేని బూతులు తిట్టి దాడికి దిగారు అన్నారు. ఆ కుటుంబానికి చెందిన గణేష్ ఎందుకు తిట్టారని అడిగితే అతన్ని దారుణంగా కొట్టారన్నారు. ఈ సంఘటనలు రెండు నెలల పాపను అగ్రకులాల వారు కాలితో తన్నితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిందన్నారు. మానవత్వం మరిచి అమానుషంగా ప్రవర్తించిన అగ్రవర్ణాల నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచార, హత్యా నేరాల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్టు చేయాలని, ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ జయమ్మ కోకన్వీనర్ శిరీష, జ్యోతి,సుప్రియ పాల్గొన్నారు.

## అంబులెన్స్ సేవల జిల్లా మేనేజర్ గా రత్నమయ్య.



వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 22 (వార్తా నిర్భయం)

వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల జిల్లా మేనేజర్గా డి. రత్నమయ్య అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన వైద్య సహాయం అందించడంలో జీవీకే ఈ ఎన్ ఆర్ ఐ నిర్వహిస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు సేవల నాణ్యతను మరింత మెరుగుపరచి, సమయానికి స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ప్రజలు అత్యవసర సమయంలో 108 లేదా 102 నంబర్లకు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు.

## పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¯ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

## ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %–% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజాూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %–% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

## టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్



భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం 19 ఇన్నింగ్స్‌లలో 1179 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 78 కంటే ఎక్కువ ఉంది. అంటే అతను క్రీజ్‌లో ఎక్కువ సేపు నిలబడి ఆడగలడని అర్థం.